# జాతీయ స్థాయిలో రాణించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 7: సిరిసిల్ల క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాజన్న సిరిసిల్ల ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణితో కలిసి ఆయన ప్రారంభించారు. అంతకు ముందు మైదానంలో ఆయా జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్‌వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించామని చెప్పారు. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో సిరిసిల్ల పట్టణంలో మినీ స్టేడియాన్ని అందుబాటులోకి తెచ్చుకున్నామని చెప్పారు. క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయి పోటీల్లో రాణించి సిరిసిల్ల ఖ్యాతిని చాటాలని సూచించారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ, సిరిసిల్ల క్రీడాకారులకు నిలయమని అభివర్ణించారు. ప్రతిభ ఉన్నప్పటికీ సరైన ప్రోత్సాహం లేక క్రీడాకారులు వెలుగులోకి రాలేదన్నారు. భవిష్యత్‌లో క్రీడల ప్రోత్సాహానికి తమ వంతు సహకారం అందిస్తామని, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, నాయకులు గుండ్లపల్లి పూర్ణచందర్, మ్యాన రవి, సత్తార్, అడ్డగట్ల మురళి, వెంగళ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు నిరంతర విద్యార్థులు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత

సదస్సులో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత

గాంధీచౌక్, ఏప్రిల్ 7 : న్యాయవాదులు న్యాయశాస్త్రాలను నిరంతరం అధ్యయనం చేస్తూ ఉండాలని అప్పుడే వృత్తిలో రాణిస్తారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత సూచించారు. ఆదివారం సిరిసిల్లలోని రేణుకామాత ఫంక్షన్ హాల్‌లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోషియేషన్ (ఐఎల్పీఏ) ఆధ్వర్యంలో న్యాయవాదులకు నూతన చట్టాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయమూర్తి ప్రేమలత మాట్లాడుతూ, న్యాయవాదులు హైకోర్టు, సుప్రీంకోర్టుల తీర్పులను ఎప్పటికప్పుడూ అధ్యయనం చేయాలని సూచించారు. జూనియర్ న్యాయవాదులు ఇలాంటి శిక్షణ తరగతులకు తప్పకుండా హాజరై నూతన చట్టాలను తెలుసుకోవాలని తెలిపారు. ఇక్కడ సిరిసిల్ల సినియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి సత్తు రవీందర్, సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి కావేటి సృజన, ఐఎల్పీఏ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్, సిరిసిల్ల బార్ అసోషియేషన్ అధ్యక్షుడు దోర్నాల సంజీవ రెడ్డి, వేములవాడ అసోషియేషన్ అధ్యక్షుడు గడిసె సదానందం, వక్తలు హరేకృష్ణ భూపతి, రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, హేమలత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## రంగంపేటలో చిరుత సంచారం

వీర్నపల్లి, ఏప్రిల్ 7: రంగంపేట శివారులో చిరుత సంచారం కలకలం రేపుతున్నది. ఆదివారం తెల్లవారుజామున సమీపంలోని అటవీ ప్రాంతంలో రోడ్డు దాటిన చిరుత మార్గండి చెరువు వద్ద సంచరిస్తుండగా చేపలు పట్టడానికి వచ్చిన జాలర్లు గమనించారు. అరవడంతో తిరిగి అటవీ ప్రాంతంలోకి వారు వెళ్లినట్లు తెలిపారు. గ్రామ శివారులో చిరుత సంచరిస్తున్నదనే విషయం తెలుసుకున్న గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అటవీశాఖ అధికారులు స్పందించి చిరుతను పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎఫ్ఎస్‌వో రంజిత్‌కుమార్ మాట్లాడుతూ, వీర్నపల్లి అటవీ ప్రాంతంలో చిరుతపులుల సంచారం వాస్తవమేనని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల కాపరులు జీవాలతో అడవిలోకి వెళ్లవద్దని పేర్కొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు

తెలంగాణ చౌక్, ఏప్రిల్ 7: మోడల్ స్కూల్ అర్హత ప్రవేశ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగినట్లు పరీక్షల నిర్వహణాధికారి వెంకట్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు మోడల్ స్కూళ్లలోని 6వ తరగతిలో మొత్తం సీట్లు, 7 నుంచి 10 వరకు ఖాళీ సీట్ల భర్తీ కోసం 8 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అన్ని తరగతుల్లో అర్హత పరీక్షలకు 1,735 మంది విద్యార్థులకు 1,528 మంది హాజరు కాగా 207 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు.

## ఫిట్స్‌తో గుర్తు తెలియని వ్యక్తి మృతి

వేములవాడ, ఏప్రిల్ 7: వేములవాడ రాజన్న ఆలయం ఎదుట ఆదివారం గుర్తు తెలియని వ్యక్తికి ఫిట్స్ రాగా 108 వాహనంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని వేములవాడ పట్టణ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాస్ తెలిపారు. మృతుడికి సంబంధించిన వివరాలు ఏమైనా తెలిసినవారు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సమాచారమివ్వాలని కోరారు.

## పేకాట స్థావరం పై దాడి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 7: వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో పేకాట స్థావరంపై దాడిచేసి ఐదుగురి అరెస్టు చేసినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి పేర్కొన్నారు. ఎస్ఐ మారుతి మాట్లాడుతూ, వట్టెం శివారులో ఓ షెడ్డులో పేకాడుతున్నారనే సమాచారంతో దాడిచేసి, ఐదుగురిని అరెస్టు చేయగా మరో ఐదుగురు పరారీలో ఉన్నారన్నారు. వారి వద్ద రూ.15,420తోపాటు బైక్‌లు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లి మండలంనుంచి తరలివెళ్తున్న దళిత నేతలు

# 'యుద్ధభేరి'కి తరలిన నాయకులు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 7 : కరీంనగర్ కేంద్రంలో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన యుద్ధభేరి సభకు జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట నుంచి బయల్దేరుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా వినోద్‌కుమార్ చేసిన సేవలను కొనియాడారు. వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, సింగారపు మధు, పిల్లి కిషన్, అందె సుభాశ్, కొర్రి అనిల్, ములిగె ప్రమోద్, సడిమెల ప్రశాంత్, శ్రీకాంత్, బాబు, అందె సురేశ్, సిరికొండ నాగరాజు తదితరులు ఉన్నారు.



ఎల్లారెడ్డిపేట: సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 7: కరీంనగర్ యుద్ధభేరికి తంగళ్లపల్లి మండలం నుంచి దళిత సంఘాల నేతలు భారీగా తరలివెళ్లారు. వీరిలో మాట్ల మధు, ఆవునూరి వెంకటరాములు, కర్నె బాలయ్య, శ్యాగ దేవేందర్, ములిగె దుర్గప్రసాద్, గొడిశెల ఎల్లయ్య, ఉమరాజు, సిలువేరి చిరంజీవి, పొన్నాల చక్రపాణి, రమేశ్, దేవయ్య తదితరులు ఉన్నారు.

## 'ఎంపీగా వినోద్‌కుమార్‌ను గెలిపించాలి'

ముస్తాబాద్‌లో మాట్లాడుతున్న సెస్ డైరెక్టర్ చందుపట్ల అంజిరెడ్డి

ముస్తాబాద్, ఏప్రిల్ 7 : తెలంగాణ గళం పార్లమెంట్లో వినిపించి తెలంగాణకు న్యాయం చేసే నాయకుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి పేర్కొన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ కోసం కొట్లాడే నాయకుడు వినోద్ కుమార్‌ను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. గతంలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా జిల్లాకు చేసిన సేవలను గుర్తు చేస్తూ పనిచేసే నాయకునికి ప్రజలు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి తెలంగాణ సాధకుడు తెలంగాణ అభివృద్ధి ప్రదాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు మద్దతుగా నిలవాలన్నారు. కేసీఆర్ ఆశయ సాధనకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి వినోద్ కుమార్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ యాది మల్లేశ్ యాదవ్, మాజీ సర్పంచ్, ఈసరి కృష్ణ, సహకార సంఘం డైరెక్టర్ కట్ట బాపురావు, పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పోపా ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఉచిత శిక్షణ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ) : పద్మశాలీ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ రాసే విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నం చందర్ తెలిపారు. పదో తరగతి పరీక్షకు హాజరై లేదా ఉత్తీర్ణులైన పద్మశాలీ విద్యార్థులకు 45రోజుల పాటు నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ అందించనున్నట్లు ఆయన తెలిపారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కోర్టు ముందున్న కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఈనెల 14నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వివరాలకు వాసాల హరిప్రసాద్ 9866228784, అన్నల్‌దాస్ అజయ్ 9493111334 నెంబరుకు సంప్రదించాలని కోరారు. దూస రఘుపతి, గాజుల ప్రతాప్, మచ్చ ఆనందం, మామిడాల భూపతిలు కోర్స్ డైరెక్టర్లుగా వ్యవస్తారని తెలిపారు.

# క్రోధినామ సంవత్సరంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- ఉగాది కవి సమ్మేళనంలో కవుల ఆకాంక్ష

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 7 (నమస్తే తెలంగాణ) క్రోధినామ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఉండాలని కవులు ఆకాంక్షించారు. నేతన్నలు, కవులకు పుట్టినిల్లయిన కార్మిక క్షేత్రం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం తొలిగి కార్మికులకు కడుపునిండా ఉపాధి లభించాలని కోరారు. సిరిసిల్ల సాహితీ సమితి 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక పద్మశాలీ కల్యాణ మండపంలో కవి సమ్మేళనం ఘనంగా జరిగింది. ప్రముఖ సాహితీవేత్త గోశికొండ మురారి పంతులు రచించిన జ్ఞానదీపికలు ఆధ్యాత్మిక తోహర, సీసాస సంకలన సంచిక సామాజిక చైతన్య దీపిక పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త గండ్ర లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ, సాహితీ సమితి 28 ఏళ్ల నుంచి అనేక మంది కవులు, మేధావులను అక్కున చేర్చుకుని 38 గ్రంథాలను ఆవిష్కరించిన ఘనత సిసాసదని కొనియాడారు. పొరండ్ల మురళీధర్ సన్మాన కర్తగా, సవ్యసాచి బిరుదుతో సంతోషంగా తన సేవలు ఇంకా కొనసాగిస్తానన్నారు. అఖిల భారత రచయితల సంఘం అధ్యక్షుడు జూకంటి జగన్నాథం మాట్లాడుతూ, సిసాస నిరంతరం గంగా ప్రవాహంలా సాహితీ సేవలో చరిత్రలో నిలిచిపోతుందని ప్రశంసించారు. కార్యక్రమంలో సిసాస అధ్యక్షుడు జనపాల శంకరయ్య, ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్, పోరండ్ల మురళీధర్‌రావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, ఆడెపు లక్ష్మణ్, చేపూరి బుచ్చయ్య, సీనియర్ జర్నలిస్టు కరుణాల భద్రాచలం, కోడం నారాయణ, నేరోజు రేమేశ్, వాసరవేణి పరశురాములు, నాగరాజు, దుంపెన రమేశ్, గుండ్లపల్లి శ్రీనివాస్, సిరిసిల్ల తిరుపతి పాల్గొన్నారు.

జ్ఞానదీపికలు, సామాజిక చైతన్య దీపిక పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సిసాస ప్రతినిధులు

## పోలీసుల వాహన తనిఖీలు

ఇల్లంతకుంట: కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 7 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇల్లంతకుంట మండల కేంద్రం, పరిసర ప్రాంతాల్లో సీఎస్ఐఎఫ్ పోలీసులు ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఇల్లంతకుంట ఎస్ఐ లింగాల రాజుగౌడ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎస్ఐ రాజుగౌడ్ మాట్లాడుతూ, వాహనదారులు ధ్రువపత్రాలు తమ వెంట ఉంచుకోవాలన్నారు. రూ.50 వేలకు మించి నగదు ఉంటే దానికి సంబంధించిన ధ్రువపత్రాలు, రశీదులు వెంట ఉంచుకోవాలన్నారు.

చందుర్తి, ఏప్రిల్ 7 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై ఆదివారం స్పెషల్ డ్రైవ్ కొనసాగించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. వివిధ గ్రామాల్లో కొనసాగిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా వాహనాలను తాత్కాలికంగా సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహనాలకు నంబర్ ప్లేట్స్ సరిగ్గా ఉంచుకోవాలన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో కొనసాగిన డ్రైవ్‌లో వాహనాలను పట్టుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వాహనానికి నంబర్ ప్లేట్ కచ్చితంగా కలిగి ఉండాలని సూచించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వాహనాలకు నంబర్ ప్లేట్ ఉండాలి

వేములవాడ, ఏప్రిల్ 7: వాహనాలకు ఆర్టీఏ నిబంధనలకు అనుగుణంగా నంబర్ ప్లేట్లు ఉండాలని వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు రెండు రోజులుగా వేములవాడ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేస్తున్నామని చెప్పారు. ఇందులో ముఖ్యంగా నంబర్ సరిగా లేని వాహనాలు, తప్పుడు నంబరు కలిగి ఉండడం, వేరే నంబర్లు మార్చుకొని తిరగడం వంటివి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రత్యేక తనిఖీలు చేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించి ప్రమాదాల నివారణకు సహకరించాలని తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

చెట్టిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మనోహర్‌రెడ్డి

వేములవాడ రూరల్, ఏప్రిల్ 7 : వేములవాడ రూరల్ మండలం పోచెట్టిపల్లి గ్రామానికి చెందిన అయిల్ల ఆదిరెడ్డి మృతి చెందగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. ఆదిరెడ్డి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, శ్రీకాంత్, మల్లేశం, గోపు సంజీవ్, దివాకర్, ఆంజనేయులు, మహేందర్, మల్లికార్జున్, విజయ ఉన్నారు.

## చెరువు ఎండి చేపల మృతి

కోనరావుపేట, ఏప్రిల్ 7 : ఎండ తీవ్రతవల్ల రోజురోజుకూ భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో చెరువులు ఎండిపోతున్నాయి. దీంతో చెరువుల్లోని చేపలు వేడికి తట్టుకోలేక చనిపోతున్నాయి. ఆదివారం కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామంలో ఊర చెరువులోని ఎండ వేడిమికి తట్టుకోలేక 7 క్వింటాళ్ల చేపలు మృతి చెందాయి. దీంతో సుమారుగా రూ.25 వేల వరకు నష్టం వాటిల్లింది. ఈ క్రమంలో చేపలు మృతి చెందడంతో గ్రామంలోని 62 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి కోల్పోయాయి. విషయం తెలుసుకున్న జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు రాంచంద్రం, ఉపాధ్యక్షుడు అంబటి శేఖర్, జిల్లా డైరెక్టర్ ఉత్తెమ్ శ్రీనివాస్ చెరువును చేపలను పరిశీలించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

వేములవాడ, ఏప్రిల్ 5: ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో హార్ట్‌ఫుల్‌నెస్‌లో భాగంగా శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మెడిటేషన్ వల్ల కలిగే లాభాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక అరగంట ధ్యానం చేయడం వల్ల అద్భుతమైన ఫలితాలను పొందుతారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేశ్, జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు, వైద్యులు నాగమల్ల పద్మలత, నాగమల్ల శ్రీనివాస్, మనోహర్, శోభారాణి ,రజిని, ప్రవీణ్, సంతోష్, ఉపాధ్యాయులు మాధవి, గీతాదేవి, శ్రీరామచంద్ర మిషన్ సభ్యులు కొండం సతీశ్ తదితరులు ఉన్నారు.

## రైస్‌మిల్ ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి

రైస్ మిల్లులో నాయకులు

ముస్తాబాద్, మార్చి 7 : మండలంలో రైతులు అధిక శాతం వరి ధాన్యాన్ని పండిస్తున్నందున ఇక్కడ రైస్ మిల్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం సంతోషకరమని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పేర్కొన్నారు. మండలంలోని మోహినికుంట గ్రామ శివారులో ఏర్పాటు చేసిన నూతన రైస్ మిల్ ప్రారంభోత్సవానికి హాజరై మాట్లాడారు. ఈ ప్రాంతంలో అధిక శాతం రైతులు వరి ధాన్యాన్ని పండిస్తున్నందున రైస్ మిల్ ఏర్పాటు వారికి ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ పరిశ్రమతో స్థానికులకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. ఇక్కడ ఆర్బీఎస్ మాజీ మండలాధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్‌రావు, జడ్పీటీసీ గుండం నరసయ్య సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, కొమ్ము బాలయ్య, కట్ట బాపురావు, ఈసరి కృష్ణ, నర్సింహారెడ్డి, విశ్వనాథం ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులకు కండువా కప్పి అభినందిస్తున్న ఎలగందుల భిక్షపతి

కోనరావుపేట, ఏప్రిల్ 7: మల్కపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొర్ర దేవదాస్, ఉపాధ్యక్షులుగా కర్రోల్ల మోహన్, కర్రోల్ల స్వామి, కోశాధికారిగా కన్నం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎర్రోళ్ల శ్రావణ్‌కుమార్, కార్యదర్శిగా బొర్ర శంకర్, సలహాదారులుగా ఎలగందుల అరవింద్, దినేష్, రాజేశ్, ప్రణీత్, లెనిన్, దేవరాజ్, శివ ఎన్నికయ్యారు. జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి వారికి అభినందనలు తెలిపారు.

## గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు

బుగ్గరాజేశ్వర తండాలో బెల్లం పానకాన్ని పారబోస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 7: గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వీర్నపల్లి మండలం రాశిగుట్ట తండా, బుగ్గరాజేశ్వర తండాలోని పలు గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. 14లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని వంద లీటర్ల బెల్లం పానకాన్ని పారబోసినట్లు సీఐ తెలిపారు. ఇందుకు కారణమైన ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇక్కడ సిబ్బంది భూక్యా రాజు, కిశోర్, మల్లేశ్, కృష్ణకాంత్, లావణ్య, శ్రీవాణి ఉన్నారు.

## జీపీఎల్ - 1 సీజన్ విజేత గోపాలరావుపల్లె

విజేత జట్టుకు కప్ అందజేస్తున్న మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి రాంరెడ్డి, నేతలు

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 7 : తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లెలో నిర్వహించిన ఏసిరెడ్డి మల్లారెడ్డి-నర్సవ్వ స్మారక క్రికెట్ టోర్నమెంట్ జీపీఎల్ సీజన్-1 విజేతగా గోపాలరావుపల్లె నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో బండలింగంపల్లి టీంపై గోపాలరావుపల్లె టీం విజయం సాధించింది. ఈసందర్భంగా విజేత గోపాలరావుపల్లె, రన్నరప్ బండలింపల్లి జట్లకు కప్‌ను మాజీ సర్పంచ్,రెడ్డి సంఘ మండలాధ్యక్షుడు ఏసిరెడ్డి రాంరెడ్డి అందజేశారు. సతీశ్ యాదవ్, యాదవ సంఘ సొసైటీ అధ్యక్షుడు మిరాల శ్రీనివాస్ యాదవ్, సునీల్, టీం సభ్యులు ఉన్నారు.

## సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

రుద్రంగి, ఏప్రిల్ 7: రుద్రంగి మండల కేంద్రంలోని ఎస్సీ, సంక్షేమ వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సంక్షేమ వసతి గృహ అధికారి రవీంద్ర స్వామి అన్నారు. ఆదివారం విద్యార్థులకు ప్రత్యేకంగా బగార అన్నం, చికెన్ అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం

చందుర్తి, ఏప్రిల్ 7 : నేడు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ బైరగోని లావణ్య అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్ కుమార్ తెలిపారు. ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాల్‌లో జరిగే సాధారణ సర్వసభ్య సమావేశంలో మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.

## అ'పూర్వ' సమ్మేళనం



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని జడ్పీహెచ్ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో నూకలమర్రి పాఠశాలలో 2001-02 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

-వేములవాడ రూరల్, ఏప్రిల్ 7